# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 29-08-2025** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

**1.** **విశాఖపట్నంలో నిర్వహిస్తున్న "భారత ఆహార తయారీ సదస్సు" లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ రోజు పాల్గొన్నారు.**

**2.** **రాష్ట్రంలో అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.**

**3.** **తెలుగు భాష ఆధునీకరణకు సృజనాత్మక మార్గాలను అన్వేషించాలని పూర్వ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు.**

**4.** **మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధ్యాన్యమిస్తోందని పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి నారాయణ తెలిపారు.**

**5.** **ప్రధానమంత్రి నరేంద్రమోదీ "మన్ కీ బాత్" మనసులోని మాట కార్యక్రమం 125వ సంచిక ఈనెల 31వ తేదీ ఆదివారం ప్రసారమవుతుంది.**

==========================

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ రోజు విశాఖపట్టణంలో పర్యటిసున్నారు. ఇందులో భాగంగా ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా -TPCI ఆధ్వర్యంలో స్థానిక హోటల్‌లో నిర్వహిస్తున్న "భారత ఆహార తయారీ సదస్సు"లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫుడ్ ప్రాసెసింగ్, ఆక్వా, ఇతర వ్యవసాయాధారిత పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, మౌలిక సదుపాయాలు, ప్రభుత్వవిధానాలను గురించి వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ,

వాయిస్ 33 సెకన్లు

కాగా అనంతరం గ్రిఫిన్ ఫౌండర్ నెట్ వర్క్స్ నిర్వహించే సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొంటారని అధికారులు తెలిపారు.

--------------------------

రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధ్యాన్యమిస్తోందని పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి నారాయణ తెలిపారు. నెల్లూరులోని స్థానిక జగదీష్ నగర్ లో ఎన్టీఆర్ సుజల సురక్షిత తాగునీటి పథకాన్ని ఆయన ఈరోజు ప్రారంభించారు.. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ, నెల్లూరు నగరంలో

1100 కోట్ల రూపాయలతో తాగునీరు, భూగర్భ మురుగు నీటి వ్యవస్థ నిర్మాణాలను చేపట్టామని తెలిపారు. అమృత్ 2.0 కింద ప్రతి ఇంటికి త్రాగునీరు అందిస్తామని మంత్రి పేర్కొంటూ

వాయిస్ 34 సెకన్లు

-----------------------------

తిరుపతిలో దక్షిణాది రాష్ట్రాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్– డిజిపిల సమావేశం ఈ రోజు ప్రారంభమైంది. ఈ సమావేశంలో నేరాల నియంత్రణలో రాష్ట్రాల సహకారం, తీసుకోవాల్సిన చర్యలపై చర్చిస్తున్నారు. అలాగే సరిహద్దు ప్రాంతాలు, మావోయిస్టు, నక్సలైట్ల ప్రభావిత ప్రాంతాల్లో భద్రత చర్యలపై చర్చిస్తున్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా రాష్ట్రంలో శాంతి భద్రతలకు, సైబర్ నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను గురించి వివరించారు. కాగా ఈ సమావేశంలో దక్షిణాది రాష్ట్రాలకు చెందిన 57మంది పోలీసు ఉన్నతాధికారులు సమావేశానికి హాజరయ్యారు.

-----------------------------

రాష్ట్రంలో అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. విశాఖపట్నంలో నిర్వహించిన ఇన్సిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా జాతీయ సదస్సులో మంత్రి ఈరోజు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,

వాయిస్ 31 సెకన్లు

-----------------------------

ఏలూరు జిల్లాలో పోలవరం ప్రాజెక్ట్ పరిశీలనకు కేంద్ర ప్రభుత్వం నియమించిన నిపుణుల బృందం ఈ రోజు పోలవరం నుంచి పర్యటిస్తోంది. మూడురోజుల పాటు ఈ బృందం పోలవరం ప్రాజెక్టు సందర్శించడంతో పాటు అనేక అంశాలను పరిశీలించనుంది. ఇందులో భాగంగా ఈ రోజు పోలవరం ప్రాజెక్టు బట్రస్ డ్యాం, ఎగువ కాఫర్ డ్యాం, దిగువ కాఫర్ డ్యాంలో 200 మీటర్ల వద్ద లీకేజీ ఉన్న ప్రాంతాన్ని పరిశీలించనుంది. అదేవిధంగా మేఘా, ఇంజనీరింగ్ సంస్థ జలవనరులశాఖ ఏర్పాటుచేసిన ల్యాబ్‌లను పరిశీలిస్తారని అధికారులు తెలిపారు.

-----------------------------

తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ సామాజిక మాధ్యమం వేదికగా శుభాకాంక్షలు తెలియజేశారు. వాడుక భాషలో రచనలు జరగాలని ఉద్యమించిన గిడుగు వెంకట రామ్మూర్తి జయంతిని తెలుగు భాషాదినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. మరో వైపు నెల్లూరులో ఈరోజు జరిగిన తెలుగు భాషా దినోత్సవ వేడుకల్లో పూర్వ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యానాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలుగు భాష ఆధునీకరణతో పాటు, భవిష్యత్ తరాలకు మాతృభాష మాధుర్యాన్ని చేరువ చేసేందుకు సృజనాత్మక మార్గాలను అన్వేషించాలని పిలుపునిచ్చారు.

-----------------------------

దేశంలోని మహిళలకు అత్యంత సురక్షిత ప్రాంతంగా విశాఖపట్నం నిలిచిందని విశాఖపట్నం పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చి వెల్లడించారు. విశాఖపట్నంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ, మహిళల

భద్రతపై జాతీయ మహిళా కమిషన్ విడుదల చేసిన వార్షిక నివేదిక 2025లో దక్షిణ భారతదేశం నుంచి విశాఖపట్నం సురక్షిత నగరంగా నిలిచిందని తెలిపారు. నిఘా కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ, పెట్రోలింగ్, డ్రోన్ కెమెరా వినియోగం వంటి అంశాలతో విశాఖపట్నం మహిళల భద్రతకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలియజేస్తూ,

వాయిస్ 33 సెకన్లు

---------------------------

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని భావాలను ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో పంచుకునే “మన్ కీ బాత్” మనసులోని మాట కార్యక్రమం 125వ సంచిక ఈనెల 31వ తేదీ ఆదివారం ప్రసారమవుతుంది.“మన్ కీ బాత్” కార్యక్రమానికి ప్రజలు తమ సూచనలు అందించాలని ప్రధానమంత్రి కోరారు. ప్రజలు తమ స్వర సందేశాలను 1800 11 7800 నెంబర్‌కు ఈ సాయంకాలం వరకు పంపవచ్చు.

---------------------------

వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం బలహీనపడిందని దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం ఏర్పడిందని భారత వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావంతో రాష్ట్రంలోని కోస్తా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం అధికారి జగన్నాథ్ కుమార్ తెలుపుతూ,

వాయిస్ 24 సెకన్లు

======================